జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





ఆదివారం, మార్చి 22, 2026 పేజీలు: 4




# గ్యాస్ కష్టాలకు చెక్

## హోటళ్లు, రెస్టారెంట్లకు ఊరటనిస్తూ కేంద్రం కీలక నిర్ణయం

ఇరాన్, ఇజ్రాయెల్ మరియు అమెరికా మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా పశ్చిమాసియా నుంచి ఇంధన సరఫరా నిలిచిపోయింది. ఈ యుద్ధ ప్రభావం ప్రపంచ దేశాలతో పాటు భారత్‌పై కూడా తీవ్రంగా పడింది. ముఖ్యంగా దేశీయంగా గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో, కేంద్ర ప్రభుత్వం గతంలో వాణిజ్య గ్యాస్ సిలిండర్లపై పరిమితులు విధించి గృహావసరాలకు ప్రాధాన్యతనిచ్చింది. దీనివల్ల హోటల్, ఆతిథ్య రంగాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయి.



# శాంతి సామరస్యాలకు ప్రతీక రంజాన్

## ముస్లిం సోదరులకు రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్ మార్చి 21 ప్రజా జ్యోతి** కొల్లాపూర్ నియోజక వర్గంలో అన్ని వర్గాలతో పాటు ముస్లింలకు అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడుతూ అన్ని రంగాలలో ముస్లిం కుటుంబాలలోని పిల్లలు అందరు అభివృద్ధి సంక్షేమం చెందాలని, ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికలలో ముస్లిం సోదరులు అందరూ కలిసికట్టుగా పార్టీకి పనిచేసి కష్టపడిన మీరందరి ప్రోత్సాహంతో మీ ఓటుబలంతో మునిసిపల్ కౌన్సిలర్లును గెలిపించిన ప్రతి ఒక్క ముస్లింకు సోదరులకు రంజాన్ పండుగ ఈద్ ముబారక్ రంజాన్ పండగ సందర్భంగా అల్లా దేవుడు అందరినీ చల్లగా ప్రార్థనతో కోరుకుంటున్నా మంత్రి జూపల్లి కృష్ణారావు.దయ



# డీపీతో దోచేశారు

**మాజీ డీజీపీ మనుమరాలి వాట్సాప్ డీపీ ఫొటోతో ఆమె అకౌంటెంట్‌కు సందేశం**
**1.20 కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు**
**విదేశీ ఉద్యోగం పేరిట ఓ యువకుడికి రూ.10.15 లక్షలకు కుచ్చుటోపీ**
**ఓటీపీ, ఫోన్ ధ్రువీకరణ లేకుండా ఓ వ్యక్తి ఖాతా నుంచి రూ.40 లక్షల బదిలీ**
**సైబరాబాద్ పరిధిలో 3 రోజుల్లో 7 కేసులు**
**రూ.1.55 కోట్లు కాజేసిన కేటుగాళ్లు**



# భరోసా ఒక్క ఎకరానికే!

**నేడు రైతుభరోసా నిధులు విడుదల చేయనున్న ప్రభుత్వం**
**మిగతా రైతులందరికీ ఆ తర్వాతే**
**అరకొర నిధులతో సర్కార్ హడావుడి**



రాష్ట్రంలో యాసంగి రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేయనున్నది. విడతల వారీగా పంపిణీలో భాగంగా తొలి విడతలో ఒక్క ఎకరా ఉన్న రైతులకే రూ.6వేల చొప్పున పెట్టుబడి సాయం అందించనున్నది. మిగతా విడత రైతుల్లో కొంత మందికి మరో 20 రోజుల తర్వాత రైతుభరోసా పంపిణీ చేయనున్నట్టు తెలిపింది. రెండో విడతలో



# గ్యాస్ కష్టాలకు చెక్

రాష్ట్రాలకు 20 శాతం అదనపు గ్యాస్ కేటాయింపు

గ్యాస్ కొరతను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు అదనంగా 20 శాతం గ్యాస్ వాటాను కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం మార్చి 23 నుంచి అమల్లోకి రానుంది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం సహజవాయువు శాఖ కార్యదర్శి డాక్టర్ నీరజ్ మిట్టల్ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారిక లేఖలు రాశారు.

సంక్షోభం నుంచి ఊరట: కోటా 50 శాతానికి పెంపు

తాజా పెంపుతో రాష్ట్రాలకు అందే గ్యాస్ కోటా, యుద్ధానికి ముందు ఉన్న స్థాయిలో 50 శాతానికి చేరుకుంటుందని నీరజ్ మిట్టల్ తన లేఖలో పేర్కొన్నారు. ఇది సామాన్య ప్రజలకు, వాణిజ్య రంగాలకు పెద్ద ఊరటనివ్వనుంది. అయితే, ఈ అదనపు గ్యాస్ వినియోగంలో కేంద్రం కొన్ని ఖచ్చితమైన ప్రాధాన్యతలను సూచించింది. కానీ, అదనంగా కేటాయించిన 20 శాతం గ్యాస్‌ను వినియోగంలో కొన్ని ఖచ్చితమైన ప్రాధాన్యతలను కేంద్రం స్పష్టం చేసింది.

వలస కార్మికులకు ఉద్దేశించిన 5 కిలోల ఎఫ్‌టిఎల్ సిలిండర్లను కచ్చితంగా సరఫరా చేయాలి

ముఖ్యంగా సామాన్యుల ఆహార అవసరాలకు లోటు లేకుండా ఉండేలా హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, ఇండస్ట్రియల్ క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. అలాగే, ప్రభుత్వాలు లేదా స్థానిక సంస్థలు రాయితీతో నిర్వహించే క్యాంటీన్లు, కమ్యూనిటీ కిచెన్లు, వలస కార్మికులకు ఉద్దేశించిన 5 కిలోల ఎఫ్‌టిఎల్ సిలిండర్లను కచ్చితంగా సరఫరా చేయాలని పెట్రోలియం శాఖ కార్యదర్శి మిట్టల్ తన లేఖలో స్పష్టంగా తెలిపారు.

అప్పటివరకు అమలులో

ఈ అదనపు కోటా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక ప్రభుత్వాలదేనని తేల్చిచెప్పింది. బ్లాక్ మార్కెట్ సహా పక్కదారి పట్టకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, అర్హులైనవారికి మాత్రమే ఇది అందేలా చూడాలని సూచించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ కేటాయింపులు అమలులో ఉంటాయని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా సరఫరా వ్యవస్థలు మెరుగు పడే వరకు ఈ ప్రాధాన్యత క్రమాన్ని పాటించాలని ఆదేశించింది.

తాజా నిర్ణయంతో ముఖ్యంగా వలస కార్మికులు, మధ్యతరగతి ప్రజలకు కొంత మేర ఉపశమనం లభించే అవకాశం ఉంది. గ్యాస్ కొరతతో పరిశ్రమలు, ఐటీ కంపెనీల్లో క్యాంటీన్లు మూసివేయగా.. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో హోటల్స్, రెస్టారెంట్‌లలో మెనూలు తగ్గించేశాయి. ఇక, ఇదే అదునుగా పలువురు దోపిడీకి తెరతీశారు. అనేక హోటల్స్, కేఫ్‌లు.. వినియోగదారుల నుంచి గ్యాస్ ఛార్జీలను అదనంగా వసూలు చేస్తున్నాయి.

# భరోసా ఒక్క ఎకరానికే!

ఎంత మందికి, ఎన్ని ఎకరాలకు పంపిణీ చేస్తారనే విషయంపై ప్రభుత్వంలో స్పష్టతలేదు. మరో విడత చివరగా పంపిణీకి నెల రోజుల గడువు విధించింది. అంటే ఏప్రిల్ నెలాఖరు వరకు మిగిలిన రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు జమ చేయనున్నట్టు వెల్లడించింది. ఈ నేపథ్యంలో తొలి విడతలో ఎకరం రైతులకు మినహా మిగిలిన విడతల్లో ఎప్పుడు, ఎంత మంది రైతులకు, ఎన్ని ఎకరాలకు రైతుభరోసా పంపిణీ చేస్తారనే అంశంపై ఎలాంటి స్పష్టతలేదు

ఆ మిగతా రైతులకు అసలు రైతుభరోసా పంపిణీ ఉంటుందా? లేక ఎకరం వరకే పంపిణీ చేసి మమ అనిపించేస్తారా? అన్న సందేహాలూ రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ ప్రభుత్వానికి రైతులందరికీ రైతుభరోసా ఇచ్చే ఉద్దేశం ఉంటే గతంలో మాదిరిగా తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్లు పంపిణీ చేయొచ్చు కదా? అలా కాకుండా విడతల వారీగా పంపిణీ చేయడం, అది కూడా నెలరోజుల గడువు పెట్టడం ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. రైతులందరికీ రైతుభరోసా పంపిణీ చేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రైతుల దృష్టి మరల్చేందుకు రైతుభరోసా ఇవ్వడం లేదనే అపవాదును తప్పించేందుకే ఈ డ్రామాకు తెరలేపిందనే విమర్శలొస్తున్నాయి. రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది రైతులకు 1.5 కోట్ల ఎకరాలకు రూ.9 వేల కోట్లు ఇవ్వాల్సి ఉంది. కానీ, ఇందులో సగం మందికి పంపిణీ చేస్తే అదే గొప్ప అన్న చర్చలు జరుగుతున్నాయి.

అప్పుతెచ్చిన 9వేల కోట్లు ఏమయ్యాయి?

రైతుభరోసా నిధులను ఒకేసారి కాకుండా మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. ప్రభుత్వం రైతుభరోసా కోసమని ఫిబ్రవరి 10న ఆర్బీఐ నుంచి ఏకంగా రూ.9వేల కోట్ల రుణం తీసుకున్నది. రుణం తీసుకొని ఇప్పటికే 40 రోజులు పూర్తవుతుంది. అయినా రైతులకు రైతుభరోసా పంపిణీ చేయలేదు. ఇప్పుడు పంపిణీ చేస్తున్న సర్కార్.. ఒకేసారి ఎందుకు పంపిణీ చేయడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవేళ నిధుల కొరత నిజమే అయితే.. మరి రైతుభరోసా కోసమే అని అప్పుతెచ్చిన ఆ రూ.9వేల కోట్లు ఏమయ్యాయనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్బీఐ నుంచి తెచ్చిన ఆ అప్పును ప్రభుత్వ పెద్దలు తమకు ఉపయోగపడే పనులకు వినియోగించి రైతులకు కోత పెట్టారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## శాంతి సామరస్యాలకు ప్రతీక రంజాన్

కరుణ దాతృత్వం త్యాగంసహనానికి ప్రతీకే ఈ పవిత్ర రంజాన్ మాసం ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఈ మాసం మీ జీవితంలో వెలుగు నింపాలని కోరుకుంటూ నెలరోజులపాటు శ్రద్ధాసక్తులతో ఎంతో కఠినంగా సాగిన ఉపవాసాల దీక్షలు ఫలించాలని. వాటి ఫలితాలు మీ మనసుకు స్వాశీతన చేకూర్చి మీరు ఆనంద ఉత్సాహాలతో కూడిన ప్రశాంత ప్రశాంత జీవితాన్ని గడిపేలా ఆశీస్సులను ఆ అల్లా మీకు ప్రసాదించాలని కోరుకుంటున్నాను. రంజాన్ పర్వదిన శుభ సందర్భంగా మీరు మీ కుటుంబ సభ్యులు కలకాలం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందోత్సాహాలతో హాయిగా ఉండాలని అల్లా మిమ్ములను అల్లా చల్లగా చూడాలని కోరుకుంటున్న మంత్రి జూపల్లి కృష్ణారావు ముస్లిం సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియపరచరు.

మంత్రికి ముస్లిం సోదరులు శాలువతో సన్మానించి స్వాగతం పలికారు, మైనార్టీ లా సంక్షేమానికి ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుందని అదేవిధంగా శనివారం రోజు ఖాదర్ బాషా దర్గా వద్ద దావత్ ప్రాంగణంలో మైనార్టీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపిన మంత్రి జూపల్లికృష్ణారావు. ఆయనతోపాటు మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు పార్టీ కార్యకర్తలు ముస్లిం సోదరులు ఉన్నారు.



# డీపీతో దోచేశారు

**మాజీ డీజీపీ మనుమరాలి వాట్సాప్ డీపీ ఫొటోతో ఆమె అకౌంటెంట్‌కు సందేశం**

**1.20 కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు**

**విదేశీ ఉద్యోగం పేరిట ఓ యువకుడికి రూ.10.15 లక్షలకు కుచ్చుటోపీ**

**ఓటీపీ, ఫోన్ ధ్రువీకరణ లేకుండా ఓ వ్యక్తి ఖాతా నుంచి రూ.40 లక్షల బదిలీ**

**సైబరాబాద్ పరిధిలో 3 రోజుల్లో 7 కేసులు**

**రూ.1.55 కోట్లు కాజేసిన కేటుగాళ్లు**

సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. ఏదో ఒక రూపంలో అమాయకులను కొల్లగొడుతూనే ఉన్నారు. ఈ క్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త అయిన ఓ మాజీ డీజీపీ మనుమరాలికి టోకరా వేసిన సైబర్ నేరగాళ్లు ఆమె అకౌంటెంట్‌ను బురిడీ కొట్టించి రూ.1.20 కోట్లు కాజేశారు. మరోపక్క, డబ్బు మీద అత్యాశతో కొందరు సైబర్ నేరగాళ్ల వలలో పడి తమ కష్టార్జితాన్ని పోగొట్టుకున్నారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరాలకు సంబంధించి 3 రోజుల్లో ఏడు కేసులు నమోదయ్యాయి. ఇందులో ఐదు కేసులు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులకు సంబంధించినవే కావడం గమనార్హం. ఈ ఏడు కేసుల్లోని బాధితులు రూ.1.55 కోట్ల మేర పోగొట్టుకున్నారు. ఆయా కేసులకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ప్రముఖ వ్యాపారవేత్త, 18 కంపెనీలకు డైరెక్టర్‌గా ఉన్న ఓ మాజీ డీజీపీ మనుమరాలికి టోకరా వేసిన సైబర్ నేరగాళ్లు రూ.1.20కోట్లు కొల్లగొట్టారు. మార్చి 13న బాధితురాలి ఫొటో డీపీగా ఉన్న నంబర్ నుంచి కంపెనీ అకౌంటెంట్ వాట్స?స్ప్‌కు సందేశం వచ్చింది.

తాను ముఖ్యమైన సమావేశంలో ఉన్నానని, తాను చెప్పిన ఖాతాకు వెంటనే రూ.1.20 కోట్లు బదిలీ చేయాలని అందులో ఉంది. మెసేజ్ తమ డైరెక్టర్ నుంచి వచ్చిందని భావించిన సదరు అకౌంటెంట్ వెంటనే రూ.1.20కోట్లు బదిలీ చేశాడు. అనంతరం, మరోసారి డబ్బు పంపాలంటూ అదే నంబర్ నుంచి మార్చి 17న మళ్లీ సందేశం వచ్చింది. అయితే, డైరెక్టర్ కార్యాలయంలోనే ఉండడంతో చెక్ అప్రూవల్ కోసం అకౌంటెంట్ ఆమెను నేరుగా సంప్రదించారు. ఈ సందర్భంగా రూ.1.20 కోట్ల విషయం ప్రస్తావించగా.. తాను ఎలాంటి సందేశం పంపలేదని బాధితురాలు చెప్పారు. దీంతో అకౌంటెంట్ తనకు వచ్చిన సందేశం, లావాదేవీ వివరాలను చూపించారు. అయితే, సైబర్ మోసాన్ని గుర్తించిన బాధితురాలు వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న సీపీ సజ్జనార్ ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేశారు.

పెట్టుబడులు.. అధిక లాభాల పేరిట మాయ

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన ఓ వ్యక్తిని టెలిగ్రామ్ యాప్‌లో గుర్తు తెలియని ఓ వ్యక్తి సంప్రదించాడు. సాండ్ పేపర్ కంపెనీ పేరుతో స్టేక్ ఫ్లూటో అనే ట్రేడింగ్ ఫ్లాట్‌ఫామ్‌లో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని ఆశపెట్టాడు. ఈ మాయలో పడిన బాధిత వ్యక్తి.. తనతో పాటు భార్య, ఇతర కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి మొత్తం రూ.30,47,000 ఆ యాప్‌లో పెట్టుబడిగా పెట్టాడు. అనంతరం యాప్ నిర్వాహకులు స్పందించకపోవడంతో మోసాన్ని గ్రహించాడు. ఇక, అంతర్జాతీయ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ పేరిట హైదరాబాద్‌లోని చందానగర్ హుడా కాలనీకి చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.10.15 లక్షలకు పైగా కొట్టేశారు.

20.98 లక్షలు పోగొట్టుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

ఫారెక్స్, స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో భారీ లాభాలు వస్తాయని నమ్మబలికి సైబర్ నేరగాళ్లు ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను రూ.20.98 లక్షల మేర మోసం చేశారు. హైటెక్ సిటీ ప్రాంతంలో నివాసముండే బాధిత ఐటీ ఉద్యోగికి డిసెంబరు 23న సచిన్ అనే వ్యక్తి వాట్సాప్ ద్వారా పరిచయమై ఆర్క్ ఇన్వెస్ట్ సంస్థకు చెందిన ట్రేడర్‌నని పరిచయం చేసుకున్నాడు. ఫారెక్స్ ట్రేడింగ్‌లో అధిక లాభాలు పొందవచ్చని నమ్మించాడు. ఓ వెబ్‌సైట్ లింక్‌ను పంపి అందులో విడతల వారీగా రూ.20,98,194 పెట్టుబడులు పెట్టించాడు. వెబ్‌సైట్‌లో భారీ లాభాలు కనిపిస్తున్నా విత్ డ్రా చేసుకునే అవకాశం లేకపోవడం, అవతలి వ్యక్తులు స్పందించకపోవడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. హైదరాబాద్‌లోని మాదాపూర్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి నవంబరు 9న ఫేస్‌బుక్‌లో కనిపించిన ట్రేడింగ్ ప్రకటనను క్లిక్ చేయగా.. కె7 యాక్సిస్ సెక్యూరిటీస్ అనే వాట్సాప్ గ్రూపులో యాడ్ అయ్యారు. యాక్సిస్ బ్యాంక్ లోగోను ఉపయోగిస్తూ పెట్టుబడులపై అధికలాభాలు అందిస్తామని నమ్మించిన ఆ గ్రూపులోని వ్యక్తులు బాధితుడితో విడతల వారీగా రూ. 27.74 లక్షలు పెట్టుబడులు పెట్టించారు. ట్రేడింగ్ యాప్‌లో లక్షల్లో లాభాలు చూపిస్తూ వాటిని విత్‌డ్రా చేసుకోవాలంటే మరిన్ని డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేశారు. దీంతో బాధితుడు అసలు కంపెనీ కస్టమర్ కేర్‌ను సంప్రదించగా మోసపోయానని గ్రహించాడు.

# మల్దకల్ మండలంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం

## 43 పశువులకు ఉచిత టీకాలు

మల్దకల్ మార్చి 21(ప్రజా జ్యోతి):జోగులాంబ గద్వాల జిల్లాలోని మల్దకల్ మండలంలో పశువులలో గాలికుంటు వ్యాధి నివారణ కోసం టీకాల కార్యక్రమం మార్చి 10 నుండి ఏప్రిల్ 09 వరకు నిర్వహించబడుతోంది.ఇందులో భాగంగా శనివారం మల్దకల్ మండలంలోని బూడిదిపాడు గ్రామంలో ఉచిత టీకాల శిబిరం విజయవంతంగా నిర్వహించారు.ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ టి.కృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా పాలవాయి పశు వైద్య అధికారిణి డా.ఉష మాట్లాడుతూ,గాలికుంటు వ్యాధి లక్షణాల గురించి వివరించారు.ఈ వ్యాధి వచ్చిన పశువుల నోటిలో మరియు గిట్టల మధ్య పుండ్లు రావడం,నోటి నుంచి ద్రవం కారడం,మేత తినకపోవడం,జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు.కొన్ని సందర్భాల్లో పశువులు మరణించే అవకాశమూ ఉందని హెచ్చరించారు.కాబట్టి పశుపోషకులు ముందస్తుగా టీకాలు వేయించడం ద్వారా తమ పశువులను రోగాల బారి నుంచి రక్షించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 41 గోవులు,2 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.సర్పంచ్



కృష్ణారెడ్డి మాట్లాడుతూ,పశుపోషకులు అందరూ తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పశుపోషకులు,పశువైద్య సిబ్బంది మధు తదితరులు పాల్గొన్నారు.

# గట్టు చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం





గట్టు మార్చి 22(ప్రజా జ్యోతి):జోగులాంబ గద్వాల జిల్లాలో ఇటీవల జరిగిన సర్పంచ్, వార్డు మెంబర్,మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో విజయం సాధించిన చేనేత వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులను గట్టు చేనేత సహకార సంఘం ఘనంగా సన్మానించింది.శనివారం ఉదయం గట్టు మండల కేంద్రంలోని రైతు వేదికలో సంఘ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సంఘ సభ్యులు,చేనేత కార్మికుల సమక్షంలో ఎన్నికైన కౌన్సిలర్లు,వార్డు మెంబర్లకు సన్మానం చేశారు.గద్వాల మున్సిపాలిటీ 21వ,వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్,ఆరగిద్ద గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎం.డి.రఫి,వార్డు మెంబర్ జి.విరుపాక్షి,గొర్ల ఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన ముని స్వామి,తిరుపతి,మాచర్ల గ్రామానికి చెందిన పి.జి.శంకరమ్మ,కనికె వెంకటేష్, రాజోలి గ్రామానికి చెందిన వంక మహేష్,సిరిసాల మధు,గొరకల్లు వీరేష్,చాంద్ పాషా, మల్లెంపల్లె గ్రామ ఉప సర్పంచ్ మాచాని తిమ్మప్ప,వార్డు మెంబర్ పూజారి రమేష్, సిందనూర్ గ్రామానికి చెందిన వినోద్ తదితరులను సన్మానించారు.ఈ కార్యక్రమం ఆప్కో మాజీ డైరెక్టర్,గట్టు చేనేత సహకార సంఘం అధ్యక్షుడు దోమ వీరన్న అధ్యక్షతన జరిగింది.సంఘ కార్యవర్గ సభ్యులు కూనె చంద్రశేఖర్,బుదారపు లక్ష్మీనారాయణ, సిరసాల నాగరాజు,కూనె శంకరప్ప,బుదారపు అయ్యప్ప,మల్లెంపల్లి లక్ష్మీనారాయణ, బుదారపు చంద్రశేఖర్,గోరంట్ల గోవిందు,జేరుబండి జయన్న,మెడికల్ జయన్న తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత పులిపాటి వెంకటేష్ మాట్లాడుతూ,విజేతలను ఘనంగా సన్మానించడం శుభపరిణామమని,చేనేత వర్గం ఐక్యతతో ముందుకు సాగాలని అన్నారు.“పోగు బంధాన్ని బలపరచుకుందాం-ఐక్యతను చాటుకుందాం”అనే నినాదంతో చేనేత వర్గం బలమైన నాయకత్వాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.రాబోయే ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఐక్యతను ప్రదర్శించాలని సూచించారు.

# నిరుపేద విద్యార్థులకు ఆహారం వద్దన్న గరికపాటి వ్యాఖ్య వివాదం

### -గరిక పాటి వాక్యాల్ని ఖండిస్తున్న డాక్టర్.ప్రేమ్ కుమార్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చి 21:
గరిక పాటి పేద విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని ఎగతాళీ చేస్తూ విద్యార్థులకు భోజనం అవసరం లేదని యూనిఫాం ఇవ్వోదని చెప్పడం పేద విద్యార్థుల కడుపు కొట్టడమే అని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అగ్రహం వ్యక్తం చేశారు. ఎర్రవల్లి మండలం యాక్తాపురం గ్రామ నివాసి సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ..ఎంతో మంది నిరుపేదలు ఒక పూట తినే ఆహారంపై విష పూరిత వాక్యాలు చేసిన గరికిపాటి రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు క్షమాపణ చెప్పాలని డాక్టర్ ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు.గరికిపాటి వాక్యాలపై స్థానిక పేద మధ్య తరగతి ప్రజలు కట్టే పన్ను ద్వారానే ఆ ఆహారం వారికి చేరుతుందని వాళ్ళ కష్టార్జితం వల్ల తల్లిదండ్రుల కష్టార్జితం నుంచి వచ్చిన డబ్బునుండి వారు కట్టే పన్ను నుండి వారికి మధ్యహంబోజన పథకం అమలు అవుతుందని మన దేశంలో విద్యార్థులు న్యూట్రీషన్లు లోపం రక్తహీనత తో బాధ పడుతున్నారని వయసుకు తగ్గ ఎత్తు పెరగడం లేదని అలాంటి వి దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మధ్యాహ్న భోజన పథకంపై విషం చిమ్మడం ఆపేయాలని ఈ మధ్యాహ్నభోజన పథకం కి ఖర్చుపెట్టే సొమ్ము ప్రభుత్వం డబ్బు కాదని. ఎమ్మెల్యే,ఎంపీ ల డబ్బు అసలే కాదని గరికిపాటి గుర్తుంచుకోవాలని మధ్యాహ్నభోజన పథకం పై చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.నీ అహంకారమైన మాటలు వెనకకు తీసుకోకపోతే నీపై తీవ్రమైనటువంటి కఠినమైన చర్యలు తీసుకునే విధంగా ధర్నాలు చేయడం జరుగుతుందని తెలిపారు.



# శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న అదనపు కలెక్టర్ కుటుంబం





మల్దకల్ మార్చి 21(ప్రజా జ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులతో శనివారం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకున్నారు.ఇటీవల ఆయన కుమారుడి వివాహం కావడంతో వారితో కలిసి దేవాలయానికి రాగా దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకి స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, బాబురావు,చంద్రశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన: డీఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 21 (ప్రజా జ్యోతి)**
రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ×ూా ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లాలోని ఈద్గాలు, మసీదులు మరియు ప్రార్థన మందిరాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పోలీస్ అధికారులు, సిబ్బంది కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించరుజ్ఈ సందర్భంగా డిఎస్పీ ఎన్. లింగయ్య జిల్లా కేంద్రంలోని బువ్వమ్మ గుట్ట ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా అవసరమైన సూచనలు సిబ్బందికి ఇచ్చారు. అనంతరం అక్కడికి విచ్చేసిన ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి, సామరస్య వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కోరారు.



## నర్వలో ఘనంగా రంజాన్

**నర్వ మార్చ్ 21 ప్రజా జ్యోతి**

నర్వ మండల కేంద్రంలో విత్రమైన ఈద్–ఉల్–ఫితర్ ( రంజాన్ ) పండుగను శనివారం ఎంతో ఘనంగా, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పవిత్ర రంజాన్ మాసం ముగిసిన సందర్భంగా ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించారు. మసీదులో అత్తరు పరిమళాలతో, సుర్మా సుగంధాలతో మంత్రముగ్ధంగా మారగా, ఈద్ ముబారక్" శుభాకాంక్షలతో ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. చిన్న పెద్దల తేడా లేకుండా అందరూ పరస్పరం ఆలింగనం చేసుకుని సోదరభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం, దయ, దాన ధర్మాల ప్రాముఖ్యతను పెద్దలు వివరించారు. ఇళ్లలో ప్రత్యేక వంటకాలు తయారుచేసి ఆనందంగా పండుగను జరుపుకున్నారు. సందర్భంగా ఇమామ్ సబ్ ( అఫ్సర్) ను మరియు నర్వ జామ మజీద్ సదర్ సాబ్ (సాహెబ్ హుస్సేన్ ) ను కమిటీ సభ్యులు, యువకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మౌలానా అప్సర్ రజా, సదర్ సబ్ సాహెబ్ హుస్సేన్, బాబుమియా (లంకల), సలీం సాబ్,



మౌలాలి (టైలర్), ఫజల్, రఫీక్, జంగీర్, ఇక్బాల్, కుర్షిత్, కాజా పటేల్, రియాజ్ తదితర ప్రముఖులు పాల్గొని పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు..

## ఘనంగా ఈద్ ఉల్ ఫితర్



**నాగర్ కర్నూల్ : 21 మార్చ్ ప్రజా జ్యోతి**

పవిత్రమైన ఈద్–ఉల్–ఫితర్ (రంజాన్) పండుగను శనివారం నాగర్ కర్నూల్‌జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గం లోని వివిధ మండలాలలో,గ్రామాలలోఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు.పవిత్ర రంజాన్ మాసం ముగిసిన సందర్భంగా ఈద్గాలు మసీదులులో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించారు.మసీదులు,ఈద్గా లుఅత్తరు పరిమళాలతో,సుర్మా సుగంధాలతో మంత్రముగ్ధంగా మారగా "ఈద్‌ముబారక్" శుభాకాంక్షలతో పండుగవాతావరణం నెలకొంది.చిన్న పెద్దా తేడా లేకుండా అందరూ పరస్పరం ఆలింగనం చేసుకుని సోదరభావాన్ని చాటారు. ఈ సందర్భంగా సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం,దయ,దాన ధర్మాల ప్రాముఖ్యతను పెద్దలు వివరించారు. ఇళ్లలో ప్రత్యేక వంటకాలు తయారుచేసి ఆనందంగా పండుగను జరుపుకున్నారు.

## ఎంపీ నిధులతో మల్లెబోయినపల్లిలో సీసీ రోడ్ల శంకుస్థాపన





**జడ్చర్ల, మార్చి 21, ప్రజా జ్యోతి**

గ్రామాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నిధులతో స్థానిక ఎంపీ సహకారంతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. జడ్చర్ల మండలం మల్లెబోయినపల్లి గ్రామంలో స్థానిక ఎంపీ డీకే అరుణ ప్రత్యేక నిధుల నుంచి రూ.27 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను బీజేపీ సర్పంచ్ చికూరి శేఖర్ ముదిరాజ్, ఉప సర్పంచ్ శేఖర్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి దిశగా ఇది కీలక అడుగని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో చెత్త, బురద సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ సీసీ రోడ్లు శాశ్వత పరిష్కారంగా నిలుస్తాయని తెలిపారు. గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు విద్యార్థులు, వృద్ధులు, రైతులు సులభంగా రాకపోకలు సాగించగలరని ఆయన అన్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ మండల అధ్యక్షుడు యాట రామకృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి మౌలిక వసతుల విస్తరణకు కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశుధ్యం వంటి అంశాల్లో సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పలు పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగసాల శ్రీనివాస్ రెడ్డి, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, బీజేపీ నాయకులు జగదీశ్వర్, మురళి నాయక్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు భారీగా పాల్గొని అభివృద్ధి పనులకు తమ మద్దతు తెలిపారు. గ్రామ ప్రజల సమిష్టి భాగస్వామ్యంతో ఈ పనులు వేగంగా పూర్తై, మల్లెబోయినపల్లి అభివృద్ధిలో కొత్త మైలురాయిగా నిలుస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## గ్రామ అభివృద్ధికి నిరంతరం తోడ్పాటు అందిస్తా

**సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాయతీ ఆశాదీప్ రెడ్డి**



**కల్వకుర్తి, మార్చ్ 21 (ప్రజా జ్యోతి):**

గ్రామ అభివృద్ధికి నిరంతరం తోడ్పాటు అందిస్తానని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో దాతల సహకారంతో 5 లక్షల రూపాయలతో 2400 మీటర్ల సీసీ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్ట భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అన్ని వీధుల్లో రాబోయే రోజుల్లో సిసి రోడ్లు నిర్మించేలా శాశ్విత పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు గ్రామంలో డ్రైనేజీ వీధి దీపాలు పరిశుభ్రత రోడ్లకు అధిక ప్రాధాన్యతను ఇస్తానన్నారు. గ్రామంలో ముడుపు నీటి సమస్య లేకుండా రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయతీ విజయ్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ సరిత విజయ్, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ జీవితాల్లో ఆనందం నింపాలి



**–ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి**

నాగర్ కర్నూల్ : జులై 21ప్రజా జ్యోతి

రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం నింపాలని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.శనివారం నాగర్‌కర్నూల్ పట్టణంలో పవిత్ర రంజాన్ పండుగ పర్వదినాన్ని సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులు స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హాజరై ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామరస్యానికి,సోదరభావానికి ప్రతీక అయిన ఈ పవిత్ర పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి నింపాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణ రావు,మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర,వైస్ చైర్మన్ బాదం రమేష్ స్థానిక నాయకులు,కౌన్సిలర్లు,కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## స్నేహితుడు ఇంటి నిర్మాణం కొరకు ఆర్థిక భరోసా

కల్వకుర్తి, మార్చ్ 21 (ప్రజా జ్యోతి):

కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామానికి చెందిన తొంట పరశు రాములు అనారోగ్యంతో బాధపడుతూ సొంత ఇల్లు లేక పరిస్థితి అయోమయంగా మారడంతో స్నేహితుడు పరశురాం ఇంటి నిర్మాణం కోసం ఎన్నారై రాఘవేందర్ గౌడ్ 50 వేల రూపాయలను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నివేళలా మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శివ కళ్యాణ్, గౌడుగు బాలచందర్, తాళ్ల సురేష్ గౌడ్, వార్డు సభ్యులు మాణిక్యరావు, యూసుఫ్, తిరుపతయ్య, కృష్ణయ్య, దేవయ్య, ఆదర్శ్,శివ, యాదయ్య, ఉన్నారు.

